అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

● కోదాడ పీఏసీఎస్ చైర్మన్ రామారావుకు కేటీఆర్ భరోసా

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు

కోదాడ, జనవరి 25 : ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, నాయకులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావుకు భరోసా ఇచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆవుల రామారావు కేటీఆర్‌ను కలిసి తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వివరించారు. పార్టీ పరంగా తనకు పూర్తి మద్దతు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ డైరెక్టర్లను ప్రలోభపెట్టి అవిశ్వాస తీర్మానానికి తెర లేపినట్లు వారి దృష్టికి తీసుకెళ్లారు. జరిగిన సంఘటనపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన పని లేదని, సమష్టిగా ప్రజల సమస్యలపై పోరాడి పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు.

30న ప్రకటన..

కోదాడ, జనవరి 25 : కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావుపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. గురువారం పీఏసీఎస్ కార్యాలయంలో డీసీఓ శ్రీధర్ సమక్షంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సొసైటీ చైర్మన్‌తో కలిసి మొత్తం 13 మంది డైరెక్టర్లుకు గానూ అవిశ్వాసానికి మద్దతుగా 12 మంది ఆమోదం తెలిపారు.

హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఈ నెల 30న ఫలితాన్ని ప్రకటించనున్నట్లు డీసీఓ తెలిపారు. కాగా, కొత్తగా చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

సూర్యాపేట సిటీ : ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

మోతె : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మోతె, జనవరి 25 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటుతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ప్రకాశ్‌రావు, సర్పంచ్ అలివేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్యాపేట సిటీ : జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన ఎస్పీ రాహుల్ హెగ్డే సిబ్బందితో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేశ్‌మీనా, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్‌రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, ఆర్ఐ నారాయణరాజు, డీపీఓ, డీసీఆర్‌బీ, ఎస్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వేముల బాలరాజు ఆధ్వర్యంలో ఓటరు డే ప్రతిజ్ఞ నిర్వహించారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో రెవెన్యూ సిబ్బంది విద్యార్థులతో కలిసి సమాజంలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో తాసీల్దార్ యాదగిరిరెడ్డి, డీటీ హరిశ్చంద్రప్రసాద్, ఆర్ఐలు రవీందర్‌రెడ్డి, మహ్మద్ అలీ, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో తాసీల్దార్ అమీన్‌సింగ్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఓటర్లు పాల్గొన్నారు.

కోదాడటౌన్ : ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా పౌరులకు కల్పించిన రాజకీయ స్వేచ్ఛ అని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగు అన్నారు. కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రామారావు, రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిందని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని అరవిందో డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచర పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బట్టు మధు, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, జలికర రామస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : అరవిందో డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి : ఆర్డీఓ

హుజూర్‌నగర్ : పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి సూచించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 1, 2020 నాటికి డిగ్రీ పాసైన వారు ఫిబ్రవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ నాగార్జున్‌రెడ్డి , డిటీ కమలాకర్ పాల్గొన్నారు.

నేటి నుంచి దూపాడ్ మైబూబా ఉర్సు

పెన్‌పహాడ్, జనవరి 25 : మండలంలోని దూపాడ్‌లో మైబూబా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నుంచి రెండ్రోజులపాటు వైభవంగా జరుగనున్నాయి. మత సామరస్యానికి ప్రతీకగా పేరొందిన జాన్‌పహాడ్ జాతరను తలపించేలా దూపాడ్‌లో నిర్వహించే ఉత్సవాలు గంధం ఊరేగింపుతో ప్రారంభం కానున్నాయి. జాన్‌పహాడ్ సైదన్న నుంచి తెచ్చిన గంధాన్ని దూపాడ్‌లో ఊరేగింపు చేసి మైబూబా సమాధిపై ఉంచి ప్రత్యేక ప్రార్థనలతో జాతర ప్రారంభం కానున్నది.

లారీని ఢీకొట్టిన కారు.. యువతి మృతి

కోదాడ రూరల్, జనవరి 25 : ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టిన ఘటనలో ఓ యువతి మృతి చెందిన సంఘటన జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడకు చెందిన జగం కీర్తిసోనిక(23) హైదరాబాద్ నుంచి విజయవాడకు తన స్నేహితుడు రాహుల్ కారులో వస్తుండగా కోదాడ మండలం చిమిర్యాల శివారు ఆర్టీఏ తనిఖీ కేంద్రం వద్ద ఆగిన ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కీర్తి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తండ్రి ఆనంద్‌కుమార్ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నటలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

29న ఎమ్మార్పీఎస్‌టీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం

బొడ్రాయిబజార్, జనవరి 25 : ఈ నెల 29న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎమ్మార్పీఎస్‌టీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్‌టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్ మాదిగ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్సీ వర్గీకరణ కోసం నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సమీక్షించనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య, చివ్వెంల మండల ఉపాధ్యక్షుడు నెమ్మాది అశోక్, పెన్‌పహాడ్ మండల ఉపాధ్యక్షుడు కొప్పుల నరేశ్, మహ్మదాపురం అధ్యక్షుడు మామిడి అరవింద్, పట్టన ప్రధాన కార్యదర్శి కనుకు రాజేశ్, ఉపాధ్యక్షులు వల్దాస్ మహేందర్, వెంకట్, వెంకటాద్రి, పాల్వాయి భరత్, ప్రేమ్, శివ, మురళి, జగన్ పాల్గొన్నారు.

బ్యాంకింగ్ రంగంలో శ్రీనివాస్ సేవలు మరువలేనివి

అభినందన సభలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

● ఎంపీ బడుగుల

బొడ్రాయిబజార్, జనవరి 25 : సూర్యాపేట చుట్టుపక్కల గ్రామాల్లో బ్యాంక్ శ్రీనివాస్ అంటే తెలియనివారు ఉండరని, ఆయన చేస్తున్న ఉద్యోగంలో వినియోగదారులకు అందించిన సేవలు అలాంటివని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. బ్యాంక్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు నీలా శ్రీనివాస్ ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్యాంక్ ఆర్ఐ జ్యోతి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కోటేశ్వర్‌రావు, శ్రామిక్, మహేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, గుండా హరినారాయణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, వై.వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, బండారు రాజు, పెద్దిరెడ్డి రాజా, కేవీఎల్, బూర వెంకటేశ్వర్లు, చామల అశోక్, బోనాల రవీందర్, బండారు రాజా, గుండా రమేశ్ పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు

తిరుమలగిరి, జనవరి 25 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగి డ్రైవర్ వెళ్లిపోతే హిట్ అండ్ రన్ కింద చట్టంలోని సెక్షన్ 106/1/2 ద్వారా అతనికి 10 ఏండ్ల జైలు శిక్ష, రూ.7 లక్షల వరకు జరిమానా విధిస్తూ చట్టం తెచ్చారన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే డ్రైవర్లు ఎవరూ పని చేయరని పేర్కొన్నారు. సేకరించిన సంతకాలను కేంద్ర మంత్రి అమిత్‌షాకు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్, కడెం లింగయ్య, యాకూబ్‌రెడ్డి, నరేశ్, అశోక్, సత్యనారాయణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న నరేశ్

గ్రామీణ కృషి అనుభవంతో ప్రత్యక్ష అనుభవం

● కేవీకే ఇన్‌చార్జి పీసీ నరేశ్

గరిడేపల్లి, జనవరి 25 : గ్రామీణ కృషి అనుభవంతో వ్యవసాయ విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం పొందుతారని గడ్డిపల్లి కేవీకే ఇన్‌చార్జి పీసీ దొంగరి నరేశ్ అన్నారు. మండలంలోని కేవీకేకు గ్రామీణ కృషి అనుభవం కోసం వచ్చిన మల్లారెడ్డి యూనివర్సిటీ హైదరాబాద్‌కు చెందిన వ్యవసాయ డిగ్రీ విద్యార్థుల శిక్షణ ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు మూడు నెలలపాటు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తూ కేవీకే శాస్త్రవేత్తల ద్వారా పొందిన పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. శాస్త్రవేత్తలు సీహెచ్ నరేశ్, ఆదర్శ్, మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల చివ్వెంల మండల కమిటీ

చివ్వెంల, జనవరి 25 : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నూతన మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోదిన్‌పురం గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ఐలాపురం పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గౌరవాధ్యక్షుడిగా బండమీది చందుపట్ల పంచాయతీ కార్యదర్శి చలమయ్య, ఉపాధ్యక్షురాలిగా కవిత, కోశాధికారిగా గ్రీష్మ, మల్లయ్య, శ్రీకాంత్, ఫర్వీన్, రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్యకల్యాణం

మఠంపల్లి, జనవరి 25 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వామివారి నిత్య కల్యాణాన్ని అర్చకులు గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి పట్టువస్త్రాలతో అలంకరించి కల్యాణతంతు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నడిగూడెం, జనవరి 25 : మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు ఆకట్టుకుంది. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ మహేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆప్ జిల్లా అధ్యక్షుడిగా రాజమల్లయ్య

బొడ్రాయిబజార్, జనవరి 25 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆప్ కమిటీని కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా ఇందారపు రాజమల్లయ్య, యువజన అధ్యక్షుడిగా తక్కెళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా మిద్దె బాబూరావు, ఉపాధ్యక్షులుగా రింగు ఐసయ్య, తన్నీరు వెంకన్నను నియమించి పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ నియామక పత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ అన్సారి, బత్తుల రాము గౌడ్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కుత్బుల్లా, స్పోక్స్‌పర్సన్ పరీక్షన్‌రాజ్, దర్శనం రమేశ్, కాకులారపు శ్రీను, శివాజీ, తన్నీరు వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ర్యాలీని విజయవంతం చేయాలి

● వ్యకాస జిల్లా కార్యదర్శి సైదులు

మోతె, జనవరి 25 : బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఎస్‌ఏఎం పిలుపులో భాగంగా ఈ నెల 26న కోదాడ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ట్రాక్టర్స్ ర్యాలీని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు. గురువారం మండలంలోని రాఘవాపురం ఎక్స్‌రోడ్డులో జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య, చిట్యాల రవి చంద్ర, ఒగ్గు సైదులు, బొమ్మగాని వెంకటేశ్వర్లు, దుశ్చర్ల మల్లయ్య, జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

ఎంపీపీ స్వర్ణలతాచంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ స్వర్ణలత

ఆత్మకూర్.ఎస్, జనవరి 25 : ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ మర్ల స్వర్ణలతాచంద్రారెడ్డి అన్నారు. గురువారం ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికను మండల సర్వసభ్య సమావేశం ఆమోదించింది. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, సూపరింటెండెంట్ దయాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ స్వామి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

డి.కొత్తపల్లి గ్రామపంచాయతీ సమావేశం

నాగారం, జనవరి 25 : మండలంలోని డి.కొత్తపల్లి గ్రామపంచాయతీ సాధారణ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి నాగారం వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల హాజరై మాట్లాడుతూ.. జనవరి 31లోగా గ్రామ పంచాయతీ పదవీ కాలం ముగుస్తుండడంతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాసేవలో ముందుంటే ప్రజల గుర్తింపు పొందవచ్చన్నారు. అనంతరం సర్పంచ్, వార్డు సభ్యులను సత్కరించారు. సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రవి, వెంకన్న, కార్యదర్శి అరుణ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బీజేపీకి బుద్ధి చెప్పాలి

● సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్



సమావేశంలో మాట్లాడుతున్న యాకూబ్

గరిడేపల్లి, జనవరి 25 : రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీకి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండలంలోని కోనాయిగూడెంలో బుధవారం జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తూ రైతులు, కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. సమావేశంలో అంబటి భిక్షం, నందిపాటి మట్టయ్య, బాషా, లక్ష్మయ్య, వెంకన్న, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

నవజాత శిశువుల ఆరోగ్యాన్ని సంరక్షించాలి

నూతనకల్, జనవరి 25 : ఆశ వర్కర్లు నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. శిశువుల సంరక్షణపై బాలింతలకు సూచించాల్సిన జాగ్రత్తలను ఆశ కార్యకర్తలకు వివరించారు. సమావేశంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'ఆదర్శ'లో దరఖాస్తులు

మునగాల, జనవరి 25 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 22 వరకు గడువు ఉందని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 4 ఉంటుందని పేర్కొన్నారు.

దాబాలపై పోలీసుల దాడి

● మద్యం బాటిళ్లు సీజ్.. కేసులు నమోదు

సూర్యాపేట సిటీ, జనవరి 25 : సీసీఎస్, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సూర్యాపేట రూరల్, టౌన్, చివ్వెంల పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి వెంట ఉన్న దాబాలు, కిరాణాషాపులపై ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మద్యం అమ్మకాలు, అక్రమ సిట్టింగులు, అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమాచారంతో 21 దాబాల్లో తనిఖీలు నిర్వహించారు. మందు బాబులను, మద్యం అమ్ముతున్న యజమానులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మద్యం బాటిళ్ల సీజ్‌తోపాటు పలు దాబాలపై కేసులు నమోదు చేశారు.

ఉయ్యాలవాడ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

అర్వపల్లి, జనవరి 25 : మండలంలోని ఉయ్యాలవాడ గ్రామపంచాయతీ పాలకవర్గ సన్మాన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మన్నె రేణుఖాలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ హాజరై సర్పంచ్ బుచ్చయ్యను సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగారపు సుశీలాసత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సయ్య, రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ గుండా ఈశ్వర్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గణిత ఒలింపియాడ్‌లో జయ విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట అర్బన్ : ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, జనవరి 26 : సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ పరీక్షలో జయ ఐఐటీ ఒలంపియడ్ స్కూల్‌కు చెందిన 67 మంది ప్రతిభ కనబర్చి రెండో లెవల్‌కు అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినందించారు.

కోదాడ టౌన్ :ఇంటర్నేషనల్ మేథమెటిక్స్ ఒలింపియాడ్ పరీక్షలో పట్టణంలోని జయ ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గురువారం అభినందించారు.

28న వజ్రోత్సవాలను జయప్రదం చేయాలి

గరిడేపల్లి, జనవరి 25 : మండలంలోని పొనుగోడు మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేసి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 28న నిర్వహించే వజ్రోత్సవాలకు పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వజ్రోత్సవ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. 1948లో ఉర్దూ మీడియంలో ఏర్పాటు చేయబడిన పాఠశాల 1952లో తెలుగు మీడియంగా రూపుదిద్దుకుందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఈ పాఠశాలల్లో చదివిన అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులుగా, సాఫ్ట్‌వేర్లుగా, వైద్యులుగా, లాయర్లుగా ఉన్నత స్థితిలో ఉన్నారన్నారు. వజ్రోత్సవాలకు అనేక మంది ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి : సీపీఐ

నేరేడుచర్ల, జనవరి 25 : వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. సాగర్, శ్రీశైలం జలాశయాల్లో నీరు డెడ్ స్టోరేజీకి చేరిందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

లింకు డాక్యుమెంట్ పోయినది

శ్యాం ప్రసన్న రావు పెరుమాళ్ల S/o (లేట్) బక్కులు, శ్రీరాంనగర్ కాలని, నల్లగొండ నివాసికి చెందిన శ్రీరాంనగర్ కాలనీలో సర్వే నెం.1280లో 259గజాల ఒపెన్ హౌస్ ప్లాట్ యొక్క లింకు డాక్యుమెంట్ (నెం.596/1985) పానగల్ ప్లై ఓవర్ నుండి రామగిరి బైక్‌పైన వెల్తుండగా పోయినది దొరికినవారు సంప్ర||9848489001. NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మేళ్ళచెర్వు బ్రాంచి మేనేజర్ గారి నుండి సూచనలు పొంది సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా!

సూర్యాపేట జిల్లా, మేళ్ళచెర్వు మండలం, మేళ్ళచెర్వు గ్రామ నివాసులైన శ్రీ దుడక నరసింహారావు, తండ్రి రాధాకృష్ణ అనువారు తమ స్థిరాస్తి అనగా మేళ్ళచెర్వు రెవెన్యూ మరియు గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వే నెంబరు.120/అ మింజుమలై బ్లాక్ నెంబరు 4లో గల 116.0 చదరపు గజముల స్థలము నందు గల ఇంటి నెంబరు 4-83 అను దానిని తన తల్లిగారైన శ్రీమతి దుడక మణి గారి నుండి రిజిస్టరు గిఫ్ట్ దస్తావేజు నెం.5453/2023, తేది:07.07.2023 ద్వారా పొందినారనియు ఇట్టి దస్తావేజునకు చెందిన ఒరిజినల్ రిజిస్టరు లింక్ దస్తావేజు నెం.875/2001, తేది:12.02.2001 (కటకం కేశవరావు గారి నుండి దుడక మణి గారు కొనుగోలు చేసి సబ్ రిజిస్ట్రార్ కోదాడ వారి కార్యాలయములో రిజిస్టరు చేయబడినది)ను శ్రీమతి దుడక మణి గారు దురదృష్టవశాత్తు పోగొట్టుకొనియున్నారని తెలిపి, అట్టి రిజిస్టరు దస్తావేజు నిజప్రతులను చూపించి ఆస్తిని తాకట్టు పెట్టుకొని ఋణము మంజూరు చేయవలసినదిగా నా క్లయింటును కోరియున్నారు. సదరు ఒరిజినల్ రిజిస్టరు లింక్ దస్తావేజు శ్రీమతి దుడక మణి గారు ఏదేని బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకు గాని, ఇతర వ్యక్తులకుగాని ఏ విధముగా తాకట్టు కాని కుదవబెట్టుట గాని చేసియుండలేదని తెలిపినారు.

అన్ని పత్రములు పరిశీలించిన పిమ్మట ఇట్టి ఆస్తిని తాకట్టు పెట్టుకొని ఋణము మంజూరు చేయుటకునా క్లయింటు సిద్ధపడినారు. కావున ఇట్టి లావాదేవి పట్ల ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న యెడల అట్టి అభ్యంతరములను వ్రాత పూర్వకముగా తగు ఆధారములతో సహా ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 7 రోజులలో నాకు గాని నా క్లయింటు గాని తెలుపుకొనగలరు. లేని యెడల ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని నా క్లయింటు గ్రహించి సదరు లావాదేవిని నిర్వహించెదరు. తదుపరి దాఖలు చేయు ఎట్టి అభ్యంతరములు నా క్లయింటును బాధ్యుని చేయజాలవు.

కోదాడ
తేది:26.01.2024

సం/- సి. హెచ్. శ్రీదేవి
న్యాయవాది
కోదాడ, సూర్యాపేట జిల్లా
ఫోన్:9398762886